మండపాల వద్ద ప్రత్యేక పూజలు

గణపతి నవరాత్రి ఉత్సవాలు జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్నాయి. ఆరో రోజు గురువారం మండపాల వద్ద భక్తులు కోటి లలిత సహస్ర నామావళి పారాయణం, సామూహిక కుంకుమార్చన, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పూజలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పాల్గొని దాతలు ఏర్పాటుచేసిన అన్నదానంను ప్రారంభించారు. అయా కార్యక్రమాల్లో నిర్వాహకులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


జనగామ: లలిత సహస్రనామావళి పారాయణం చేస్తున్న మహిళలు


జనగామ: కుంకుమార్చనలో మహిళలు


జఫర్‌గఢ్‌లో..


స్టేషన్‌ఘన్‌పూర్: పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం


జనగామ: అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓ కొమురయ్యను సత్కరిస్తున్న నిర్వాహకులు


జనగామ: డీసీపీ రాజామహేంద్రనాయక్‌ను సత్కరిస్తున్న నిర్వాహకులు


స్టేషన్‌ఘన్‌పూర్: పూజలో ఆర్డీఓ డీఎస్ వెంకన్న తదితరులు


దేవరుప్పుల: ప్రశాంతి విద్యానికేతన్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన అన్నదానంలో విద్యార్థులు


బచ్చన్నపేట: పూజలో పాల్గొన్న ఎస్సై సతీష్‌కుమార్, భక్తులు


రఘునాథపల్లి: అన్నదానం ప్రారంభిస్తున్న సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై నరేష్ తదితరులు


చిల్పూరు: ఆరోగ్య మిల్క్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూజలో పాల్గొన్న భక్తులు

క్లుప్తంగా

నియామకం



స్టేషన్‌ఘన్‌పూర్: ఆధార్‌పార్టీ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా హసన్‌పర్తి మండలం సుబ్బాయపల్లికి చెందిన పుట్ట వినోద్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఈడా శేషగిరిరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు పుట్ట వినోద్ గురువారం ఘన్‌పూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆధార్‌పార్టీ ఆవిర్భవించిందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు అగ్రవర్ణాల పేదల సమస్యల పరిష్కారమే పార్టీ ధ్యేయమన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమించిన పార్టీ అధినేత శేషగిరిరావు, హనుమకొండ అధ్యక్షుడు గట్టు యుగేందర్‌గౌడ్, రాష్ట్ర, జిల్లా నాయకులు కేశవగౌడ్, రఘునాయక్, తాళ్లపెల్లి రమేష్, కుక్కల నాగేశ్వర్‌గౌడ్ తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మండల అధ్యక్షుడిగా జొన్నగోని రాజు

తరిగొప్పుల: విజయ డెయిరీ పాల ఉత్పత్తిదారుల సంఘం మండల అధ్యక్షుడిగా అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన జొన్నగోని రాజు గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. మండల పరిధిలో గ్రామాల పాల ఉత్పత్తిదారుల సంఘాల అధ్యక్షులు గురువారం సమావేశమై అధ్యక్షుడిగా రాజును ఎన్నుకున్నారు. పాల ఉత్పత్తిదారుల సమస్యల పరిష్కారానికి, సంక్షేమం కోసం తనవంతు కృషిచేస్తానన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

చిల్పూరు: మండలంలోని శ్రీపతిపల్లి, కొండాపూర్, లింగంపల్లి గ్రామాలకు సాగునీటి వనరులతోపాటు అభివృద్ధికి సహకరించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసి విన్నవించారు. కాగా, ఎమ్మెల్యే స్పందించి శ్రీపతిపల్లిలో మూడు కల్వర్టులతోపాటు గ్రామం నుంచి సమ్మక్క–సారలమ్మ జాతర ప్రాంగణానికి వెళ్లేందుకు రోడ్డు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు. కేశిరెడ్డి కర్ణాకర్‌రెడ్డి, రంగు రమేశ్, ఏదునూరి రవీందర్, బాలయ్య, పాలబోయిన నరేష్, కొయ్యడ రాందాసు, గాలి రాజు, పుట్ట రాజు తదితరులు ఉన్నారు.

తహసీల్దార్‌ను కలిసిన..


రఘునాథపల్లి: స్థానిక తహసీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎండీ మోహిస్సాముజ్తాబాను గురువారం పలు పార్టీల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తహసీల్ కార్యాలయంలో పలువురు పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సత్కరించారు. మాజీ సర్పంచ్‌లు కొయ్యడ మల్లేష్, గుడి రాంరెడ్డి, నాయకులు జిట్టె వీరస్వామి, రేసు కుమార్, ఎండి అస్లాం ఉన్నారు. .

దాడి అమానుషం



జనగామ రూరల్: ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి అమానుషమని బీఆర్‌ఎస్ మండల కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్ అన్నారు. మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజాపాలన అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ ఇలాంటి దాడులకు పాల్పడటం సరికాదన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసులు ప్రేక్షక పాత్రపోషించడం శోచనీయమని అన్నారు. ఎమ్మెల్యేకే రక్షణలేకపోతే సామాన్యుడి పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు. నిమ్మల స్వామి, డానియేల్, విజయ్ తదితరులు ఉన్నారు.

రైలు నుంచి పడిన యువకుడికి తీవ్ర గాయాలు


చికిత్స పొందుతున్న యువకుడు

రఘునాథపల్లి: రైలు నుంచి జారిపడిన ఓ యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని నిడిగొండ రైల్వే గేట్ సమీపంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. రైల్వే జీఆర్పీ కానిస్టేబుల్ సీహెచ్ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. వెస్ట్‌బెంగాల్ రాష్ట్రానికి చెందిన ప్రకాశ్‌దాస్ (17) అదే ప్రాంతానికి చెందిన ఐదుగురు స్నేహితులతో కలిసి కూలీ పనుల కోసం షాలీమార్ ఎక్స్‌ప్రెస్ రైలులో సికింద్రాబాద్‌కు ప్రయాణిస్తున్నారు. డోర్ వద్ద కూర్చున్న ప్రకాశ్‌దాస్ నిడిగొండ గేట్ సమీపంలో ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. తలకు తీవ్ర గాయాలైన ప్రకాశ్‌దాస్‌ను విధుల్లో ఉన్న ట్రాక్‌మెన్ గుర్తించి ఇంజనీరింగ్ సిబ్బందితో స్పందించి వెనకాల వచ్చిన స్పెషల్ రైలును నిలిపి జనగామ రైల్వేస్టేషన్‌కు పంపారు. అప్పటికే రైల్వే పోలీసులు అంబులెన్స్ సిద్ధంగా చేసి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో యువకుడి స్నేహితులు రాగానే హైదరాబాద్‌కు తరలించనున్నట్లు రైల్వే పోలీసులు పేర్కొన్నారు.

మల్రితండాలో వైద్యశిబిరం



లింగాలఘణపురం: మండలంలోని వనపర్తి మల్రితండాలో డెంగీ పాజిటివ్ కేసు నమోదు కావడంతో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అంతేకాకుండా జిల్లా ఆర్ఆర్‌ఎం బృందం పైరిత్రిన్ మందును పిచికారీ చేసి పరిసర ప్రాంతాలన్నీ బ్లీచింగ్ చల్లారు. తండావాసుల్లో 35 మందికి వైద్య పరీక్షలు చేసి 11 మంది రక్త నమూనాలు సేకరించారు. వైద్యశిబిరంలో డాక్టర్ కిరణ్, హెల్త్ అసిస్టెంట్ శివాజీ, ఏఎన్‌ఎంలు భాగ్యలక్ష్మి, సువర్ణ, ఎల్‌టీ శ్రీకాంత్ పాల్గొన్నారు.

పోషకాహారాన్ని విస్మరిస్తే అనేక అనర్థాలు

దేవరుప్పుల: పుట్టిన ప్రతి శిశువు ఎదిగే వరకూ నిర్దేశిత పోషకాహారం విస్మరిస్తే భవిష్యత్‌లో అనేక అనర్థాలు చవిచూడాల్సి వస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి అన్నారు. గురువారం మండలంలోని ధారావత్‌తండాలో పౌష్టికాహారంపై రంగులవల్లుల పటం వేసి అవగాహన కల్పించారు. శిశువు, బాలిక సంరక్షణతోపాటు ఓనమాలు నేర్పుతూ పుస్తక పఠనం చేయిస్తూ స్వీయవ్యక్తీకరణ కోసం అంగన్‌వాడీలు ప్రత్యేక దృష్టి సారించేలా తోడ్పాటు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా చిన్నారుల ఎదుగులపై ఆర్‌బీఎస్‌కే డాక్టర్ రజనీకాంత్ ఆధ్వర్యంలో వైద్యపరీక్షలు చేపట్టి పలు సూచనలు చేశారు. ఎఎన్‌ఎం జ్యోతి, ప్రభావతి, పంచాయతీ కార్యదర్శి పరీజానా తదితరులు పాల్గొన్నారు.

భిన్నత్వంలో ఏకత్వానికి హిందీ భాష దోహదం


ప్రశంస పత్రాలను అందజేస్తున్న హెచ్‌ఎం, ప్రచారక్

జనగామ రూరల్: భిన్నత్వంలో ఏకత్వం, దేశ ఐక్యతకు హిందీ భాష ఎంతో దోహదం చేస్తుందని ధర్మకంచ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రావు, హిందీ ప్రచారకులు ఎనగందుల వజ్రయ్య అన్నారు. పాఠశాలలో గురువారం నిర్వహించిన హిందీ పత్ర వితరణోత్సవంలో వారు మాట్లాడారు. మాతృభాషతో పాటు ప్రతీ ఒక్కరు హిందీ భాషను నేర్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా హిందీ ప్రచారక్‌లను సన్మానించిన అనంతరం విద్యార్థులకు నిర్వహించిన పోటీల విజేతలకు ప్రశంసపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, శ్రీనివాస్, అనిత, కరుణ, సతీష్, తహేరా. చంద్రకళ, రత్నాకర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

- డీఎంహెచ్‌ఓ రవీందర్‌గౌడ్


పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌ఓ రవీందర్‌గౌడ్

కొడకండ్ల : ప్రస్తుత సీజన్‌లో వ్యాప్తిచెందుతున్న జ్వరాలపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌ఓ రవీందర్‌గౌడ్ అన్నారు. గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఆయన రిజిస్టర్లు, ఆస్పత్రి పరిసరాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ దోమలతోనే జ్వరాలు వ్యాపిస్తున్నందున పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, జ్వర బాధితులు పీహెచ్‌సీకి వచ్చి వైద్య సేవలు పొందాలని సూచించారు. అనంతరం రక్త పరీక్షల తీరును పరిశీలించి ల్యాబ్‌టెక్నీషియన్ రఘుపతిని అభినందించారు. వర్షానికి ఆస్పత్రి కురుస్తున్నందున నిధుల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా సర్వేలైన్స్ అధికారి కుడికాల భాస్కర్, డాక్టర్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తాత్కాలిక రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభం


రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

లింగాలఘణపురం: మండలంలోని నెల్లుట్ల వద్ద శ్మశాన వాటిక, నర్సరీలకు వెళ్లే దారి వరదలకు తెగిపోవడంతో అటు రైతులకు, ఇటు ప్రజలకు ఇబ్బందిగా మారిన నేపథ్యంలో గురువారం రూ.2 లక్షల జీపీ నిధులతో తాత్కాలిక రోడ్డు మరమ్మతు పనులను నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శివకుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు బత్తిని అశోక్‌కుమార్, నాయకులు భూపాల్‌రెడ్డి, నాగరాజు, పీఏసీఎస్ డైరెక్టర్ బాలరాజు, రామలింగం, ప్రభాకర్, బుచ్చమ్మ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన


అధికారులకు సూచనలిస్తున్న ఆర్డీఓ వెంకన్న

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రమైన ఘన్‌పూర్ శివారు కొత్తపల్లి క్రాస్‌రోడ్డు సమీపాన ఉన్న పుట్టలమ్మ కుంటవద్ద వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం చేపడుతున్న ఏర్పాట్లను ఆర్డీఓ డీఎస్ వెంకన్న గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపతి విగ్రహాల నిమజ్జనాలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా రెవెన్యూ, గ్రామ పంచాయతీ, పోలీసు, విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో సీఐ జి.వేణు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ విజయశ్రీ, ఆర్‌ఐ రవీందర్, ట్రాన్స్‌కో ఏఈ చంద్రమోహన్, ఇరిగేషన్ ఏఈ యాసర్, కార్యదర్శులు సత్యనారాయణ, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏచూరి మృతి తీరని లోటు


జనగామ రూరల్: సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

జనగామ రూరల్: సీపీఎం నిర్మాణం కోసం ఎనలేని సేవ చేసిన గొప్ప మానవతా మూర్తి, దేశంలో పార్టీ పటిష్టతకు కృషి చేసిన వారిలో అగ్రగణ్యుడు అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అని, అయన మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద గురువారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. బొట్ల శేఖర్, శ్రీనివాస్, విజేందర్, ధర్మభిక్షం, కర్ణాకర్, దస్తగిరి పాల్గొన్నారు.

సీతారాం ఏచూరికి జనగామతో విడదీయరాని సంబంధం

జనగామ: సీపీఎం అధినేత సీతారాం ఏచూరికి జనగామతో విడదీయరాని బంధం ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ దేశంలో శ్రామిక రాజ్య స్థాపన, ఎర్రకోటపై ఎర్రని జెండా ఎగుర వేయాలనే తపనతో పోరుబాట సీతారాం సాగించారన్నారు. ఆయన మరణం దేశానికి తీరని లోటన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఘన నివాళి

పాలకుర్తి టౌన్: సీపీఎం కేంద్ర కమిటీ నాయకులు సీతారాం ఏచూరి మృతి వామపక్ష ఉద్యమాలకు తీరని లోటు అని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల సాంబయ్య అన్నారు. ఏచూరికి సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ ఘనమైన నివాళులర్పిస్తున్నట్లు అయన సంతాపం తెలిపారు.

కడవెండి యాదిలో ఏచూరి

దేవరుప్పుల: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరులను స్మరించేకునేందుకు సీపీఎం ఆధ్వర్యంలో 2022 సెప్టెంబర్ 17న కడవెండిలో చేపట్టిన సంస్మరణ సభకు సీతారాం ఏచూరి హాజరై ఇక్కడి పోరాట స్ఫూర్తిని కొనియాడిన యాది చిరస్మరణీయంగా నిలుస్తుంది. కడవెండి నుంచి కామారెడ్డిగూడెంలో విమోచన ఉద్యమానికి ప్రతీకగా ప్రాణత్యాగం చేసిన షేక్ బందగీ, కొడకండ్ల మండలం మొండ్రాయి చౌరస్తాలో తుపాకులకు ఎదురొడ్డి అమరత్వం పొందిన ధర్మాపురం తాణునాయక్‌లకు నివాళులర్పించి నల్లగొండ జిల్లాకు వెళ్లారు.

తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వీరయ్య



లింగాలఘణపురం: తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన ఏదునూరి వీరయ్య నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. రజకుల పక్షాన ఎస్సీ రిజర్వేషన్ కోసం పని చేస్తున్న వీరయ్య.. గతంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మరిన్ని సేవలు అందిస్తున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియామకమైన సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ రజక జాతి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ఎస్సీ జాబితాలో చేర్చేంత వరకు రాష్ట్ర సమితి ఇచ్చిన బాధ్యతలను నెరవేరుస్తానని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల పూర్వవైభవానికి పాటుపడుదాం..

దేవరుప్పుల: ప్రభుత్వాల చేయూతతో పాఠశాలల పూర్వవైభవం కోసం పాటుపడుదామని మండల నోడల్ అధికారి కళావతి సూచించారు. గురువారం మండల విద్యావనరుల కేంద్రంలో యేటా అందించే పాఠశాల మౌలిక వసతులపై సమగ్ర సమాచారం 2024–25 (యూడైస్‌ప్లస్) సేకరణ నివేదిక కోసం హెచ్‌ఎంలకు అవగాహన కల్పించారు. ఎంఐఎస్ కోఆర్డినేటర్ గోలి రవీందర్ రెడ్డి, ఆయా గ్రామాల హెచ్‌ఎంలు విష్ణు, రాజేంద్ర కుమార్ పాల్గొన్నారు.

సన్మానం

దేవరుప్పుల: మండల కేంద్రానికి చెందిన సామాజిక కవి, రచయిత అంకాల సోమయ్యను చరిత్ర పరిశోధకులు, ఆధ్యాత్మికవేత్త కేవీజీ కృష్ణమాచార్యులు సన్మానించి అభినందించారు. గురువారం పాలకుర్తి మండలంలోని బమ్మెరలో పోతనజయంతి పురస్కరించుకుని స్మారక భవనంలో ఏర్పాటు చేసిన కవిసమ్మేళనంలో సోమయ్య కవితాగానం చేయగా పలువురి ప్రశంసలు అందుకున్నట్లు తెలిపారు.

సంక్షిప్త సమాచారం

ఓటరు జాబితాను ప్రదర్శించాలి

పాలకుర్తి టౌన్: ఓటరు జాబితాను గ్రామ పంచాయతీల్లో ప్రదర్శించాలని ఎంపీడీఓ రాములు పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో అయన గ్రామాల వారీగా ఓటరు జాబితాలను పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. ఓటరు జాబితాను గ్రామ పంచాయతీలో ప్రదర్శించాలన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు యుగేందర్, మహేష్, శిరీష, శ్రీకాంత్, మోహన్,కిషోర్, చంద్రశేఖర్, శ్రీనివాస్‌రరెడ్డి పాల్గొన్నారు.

సంతాపం

బచ్చన్నపేట: మండలంలోని పోచన్నపేట గ్రామ పంచాయతీ సఫాయి పడిగం ఆగయ్య విధులు నిర్వర్తిస్తూ జీపీ భవనంలోనే గురువారం మృతి చెందాడు. కాగా, ఆగయ్య అంత్యక్రియలకు కార్యదర్శి వెంకట్ రూ. 10 వేలను అందజేశాడు. ఆగయ్య మృతిపట్ల ఆ సంఘం నాయకులు, మాజీ సర్పంచ్ గట్టు మంజుల, మాజీ ఎంపీటీసీ మామిడి అరుణ, జీపీ సిబ్బంది, తదితరులు ప్రగాఢ సంతాపం తెలిపారు.

నివాళి

దేవరుప్పుల: మండలంలోని ధర్మాపురం పరిధి మల్యాతండాకు చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు అజ్మీరా పాండు తల్లి ద్వాలీ మృతి చెందింది. కాగా, గురువారం బీఆర్‌ఎస్ నాయకులు గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

విజయవంతం చేయండి

దేవరుప్పుల: ఈనెల 17న తలపెట్టిన విద్రోహ దినం పురస్కరించుకుని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ తెలంగాణ రాష్ట్రకమిటీ ఆధ్వర్యంలో నేడు కడవెండి, కామారెడ్డిగూడెంలో సాయుధ పోరు అమరుల త్యాగాల స్మరించే కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆ విభాగం రాష్ట్ర నాయకుడు గడ్డం సదానందం కోరారు. నేడు ఉదయం 11.30 గంటలకు కడివెండిలో దొడ్డి కొమురయ్య స్తూపం వద్ద నివాళులర్పించిన అనంతరం ర్యాలీగా బయలుదేరి కామారెడ్డి గూడెం షేక్ బందగీ స్తూపం వద్ద నివాళులర్పించి పోరాట విశేషాలను వెల్లడిస్తామన్నారు.

రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలి

బచ్చన్నపేట: గ్రామ పంచాయతీ రికార్డుల్లో జమ, ఖర్చుల నిర్వహణ సక్రమంగా ఉండాలని ఎంపీడీఓ మల్లికార్జున్ అన్నారు. మండలంలోని బండనాగారం గ్రామంలో జీపీ రికార్డులను ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. .

అభినందనీయం

చిల్పూరు: లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో పండ్ల మొక్కల పెంపకానికి దాతలుగా ముందుకు రావడం అభినందనీయమని ప్రోత్సాహకులు తాళ్లపల్లి క్రాంతికుమార్‌గౌడ్, ఎర్రోళ్ల రవి అన్నారు. మండలంలోని చిన్నపెండ్యాల గ్రామ సమీపంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం దాతలు అందించిన 200 పండ్ల మొక్కలను నాటారు.జనగాం యాదగిరి, గజ్జెల దామోధర సంపత్‌కుమార్, కరుణాకర్‌శర్మ పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

పాలకుర్తి టౌన్: మండలంలోని విస్నూరు గ్రామంలో పేకాట ఆడుతున్న నలుగురిని గురువారం రాత్రి అరెస్టు చేసినట్లు ఎస్సై మోదం సాయిప్రసన్న కుమార్ తెలిపారు. వారి నుంచి రూ. 6,170 నగదు, రెండు సెల్ ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఎస్సై యాకుబ్ హుస్సేన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థికసాయం

జఫర్‌గఢ్: మండలంలోని తీగారం గ్రామానికి చెందిన ఉద్దేమారి ప్రభాకర్ ఇటీవల మృతి చెందాడు. కాగా, నాయిబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ. 5 వేల సాయం గురువారం అందజేశారు. శ్రీరామ్, శ్రీరాముల నవీన్, యోగేశ్వర్, కుమార్, సత్తయ్య, వెంకట్రాంనర్సయ్య ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు తిమ్మంపేట విద్యార్థులు


ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

జఫర్‌గఢ్: తిమ్మంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం డి.శారోని తెలిపారు. ఇటీవల జనగామలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో పాఠశాలకు చెందిన 8 నుంచి 10వ తరగతి విద్యార్థులు జశ్వంత్, చరణ్, టి.నిఖిత, పి.నిఖిత, దీపిక, రక్షిత ప్రతిభ కనబరిచారని, వీరు ఈనెల 20న రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పీడీ హరిత, ఉపాధ్యాయులు అభినందించారు.

రాచరిక పాలనలో బలైనది కమ్యూనిస్టులే


నినాదాలు చేస్తున్న వెంకటేష్ తదితరులు

బచ్చన్నపేట: నిజాం నిరంకుశ దొరల రాచరిక పాలనలో భూమి కోసం, భుక్తికోసం, వెట్టి చాకిరివిముక్తి కోసం పోరాడి 4,000 మంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగాలు చేశారని సీపీఎం మండల కార్యదర్శి బెల్లకొండ వెంకటేష్ అన్నారు. మండలంలోని కొడవటూర్ గ్రామంలో అమరుల స్మారక స్తూపం వద్ద ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాటోత్సవాల సందర్భంగా అమరులు మల్లం లక్ష్మీనారాయణ, వేములవాడ వీరయ్య, గాజుల మల్లేశంలను స్మరించుకుని వారి పోరాటాన్ని కొనియాడారు. కార్యక్రమంలో మిన్నాలపురం ఎల్లయ్య, నీల మణెమ్మ, ఆగమల్లయ్య, పార్వతమ్మ,పోచమ్మ, కవిత, అంజమ్మ, సులోచన గట్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

రఘునాథపల్లి: పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎంపీడీఓ గార్లపాటి శ్రీనివాసులు అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులకు రుచికరమైన నాణ్యమైన భోజనం వడ్డించాలని నిర్వాహకులకు, ఉపాధ్యాయులకు ఎంపీడీఓ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి రఘునందన్‌రెడ్డి, హెచ్‌ఎం ఉపేందర్, ఉపాధ్యాయులు నాగభూషణం, రవీందర్ తదితరులు ఉన్నారు.

బండనాగారంలో..

బచ్చన్నపేట: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనంలో నాణ్యతను పాటించాలని పంచాయతీ కార్యదర్శి భరత్‌కిషోర్ సూచించారు. మండలంలోని బండనాగారం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల ప్రబలకుండా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత పాటించాలని అన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత



స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ 14వ వార్డుకు చెందిన చింత ప్రమీల ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. కాగా, కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకుడు ఇల్లందుల రాజనారాయణ బాధిత కుటుంబానికి తనవంతుగా గురువారం 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమీల మృతిపట్ల ప్రగాఢ సంతాపం తెలిపి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎంపీటీసీ సింగపురం దయాకర్, సింగపురం రమేష్, చింత తిరుపతి, రత్నాకర్, డీలర్ మోహన్, కుమార్, శేఖర్, హెడెన్, నవీన్, అభిలాష్ ఉన్నారు.